RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి101 పేజీలు 04 గురువారం25సెప్టెంబర్2025



# టీడీపీది రెడ్ బుక్ వైసీపీది డిజిటల్ బుక్

## డిజిటల్ బుక్‌తో కూటమికి ఇక సినిమానే

మన సాక్షి గొంతుక డెస్క్ వైఎస్సార్‌సీపీ శ్రేణుల కోసం ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ గురించి సమావేశం అనంతరం బయటకు వచ్చిన నేతలు వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టే వారి పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసే వీలుందని తెలిపారు. "కార్యకర్తల కోసం డిజిటల్ బుక్‌ను వైఎస్ జగన్ లాంచ్ చేశారు. రెడ్‌బుక్ పేరుతో దాడులు, దౌర్జన్యాలు చేసేవారి పేర్లు అందులో నమోదు చేసే వీలుంది. రెడ్‌బుక్ బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని అందులో పేర్కొనవచ్చు. అధికారంలోకి వచ్చాక ఈ ఫిర్యాదులన్నింటిపై కచ్చితంగా విచారణ ఉంటుంది. అన్యాయం చేసిన వారు ఎక్కడున్న సరే.. తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టే చర్యలు ఉంటాయని జగన్ చెప్పారు" అని వివరించారు



# రైల్వే ఉద్యోగులకు బోనస్

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం బుధవారం పలు కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ పండుగ సీజన్లో దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులు బోనస్ ప్రకటించింది.రైల్వే సిబ్బంది అద్భుతమైన పనితీరును గుర్తించి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో రైల్వే ఉద్యోగులకు రూ.1,865.68 కోట్ల బోనస్ చెల్లించడానికి ఆమోదం తెలిపిందని కేంద్ర సర్కార్ ఒక ప్రకటనలో తెలిపింది.



# ఎవ్వరినీ వదిలిపెట్టం

మన సాక్షి గొంతుక డెస్క్ నల్గొండ జిల్లాలో యూరియా కోసం ప్రశ్నించిన గిరిజన రైతుపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.యూరియా కోసం ఆందోళన చేస్తే నడవరాకుండా కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివెనుక ఉన్న ఎవరినీ వదిలిపెట్టమని.. అవసరమైతే మానవ హక్కుల కమిషన్‌కు వెళ్తామని తెలిపారు. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.దీనివెనుక ఉన్న ఎవరినీ వదిలిపెట్టవద్దని జగదీశ్ రెడ్డికి తెలిపానని అన్నారు.



# ప్రతి అర్హుడికి ఇల్లు..

మన సాక్షి గొంతుక డెస్క్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మ కమిటీ చైర్మన్ పదవికి నియామకం ఒక పెద్దాయనకు న్యాయం చేయడం, రైతుల సంక్షేమం, పేద వర్గాల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ రోజున ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి పేదవాడికి నిజమవ్వాలని, రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడి కి ఇల్లు, ఆర్థిక మద్దతు, భరోసా మరియు భద్రత అందించడం ప్రధాన లక్ష్యం అని మంత్రి స్పష్టంగా చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే ఇళ్ల నిర్మాణం, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్, గత ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు 11 లక్షల మందికి నూతన రేషన్ కార్డులు, సుమారు 7 లక్షల మంది పాత రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు.



# శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేశ్ బుధవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారుబ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది


# దేశవ్యాప్తంగా కొత్తగా 10,023 మెడికల్ సీట్లు



మన సాక్షి గొంతుక డెస్క్ వైద్య విద్యకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ కాలేజీల్లో కొత్తగా 10,023 యూజీ, పీజీ వైద్య విద్య సీట్లను మంజూరు చేసింది.

# ఇండియాలోకి కొత్త బ్రౌజర్

మన సాక్షి గొంతుక డెస్క్ గూగుల్ క్రోమ్ వెబ్ బ్రౌజర్‌కు ఇప్పుడు భారత్‌లో గట్టి పోటీ ఎదురుకానుంది. భారతీయ యూజర్ల కోసం బ్రౌజర్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు పర్‌ప్లెక్సిటీసీఈవో అరవింద్ శ్రీనివాస్ ప్రకటించారు.



# అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ తల్లి




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని ఎన్.ఎస్.పి క్వార్టర్స్ లో కనకదుర్గమ్మ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ తల్లి.పురోహితులు రాళ్ల బండి వెంకటరమణ శాస్త్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పీటలపై అంబటి శాంతయ్య,పద్మ, దంపతులు,అంబటి రాజేంద్రప్రసాద్,శ్రీలక్షిదంపతులు కూర్చున్నారు.కార్యక్రమంలో వంకాయలపాటి లచ్చయ్య,ఆలస్యం బసవయ్య,సామినేని బాబురావు,మద్దినేని వెంకటేశ్వర్లు,అంబటివెంకటి, తోటకూరి చిన్న,అంబటి సైదేశ్వర రావు,కందర బోయిన తిరపయ్య, తాత శ్రీను,ఆలస్యం రవి,అంబటి లచ్చయ్య,రౌతు అప్పారావు,వంకాయలపాటి శివ,అంబటి సత్యనారాయణ, నామ రమేష్,నామ నాగసుధ,కేమా వెంకటేశ్వర్లు,మల్లెల గిరి,కారంగుల రవి,జొన్నలగడ్డ శ్రీనివాసరావు,కందిమల్ల పుల్లయ్య,చల్లా పురుషోత్తం, రొయ్యల వెంకట నరసయ్య,కొక్కు నరసింహారావు,చెప్పా సైదులు, నన్నక నాగేశ్వరరావు,తన్నీరు వెంకటేశ్వర్లు,తోటకూరి భాస్కర్, జల్ల కోటేశ్వరరావు,మహిళా భక్త బృందం,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ సంబరాలు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఐడిఓసి కార్యాలయంలో జరిగిన మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ సంబరాలు లో తెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 ఐఎన్టియుసి యూనియన్ తరపున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు బతకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి కళావతి బాయ్,జిల్లా అధ్యక్షులు వి కృష్ణారావు,కార్యదర్శి ఎన్ సందీప్, వైస్ ప్రెసిడెంట్ నిర్మల జ్యోతి,వివిధ సంఘాల నాయకులు,అధికారులు మరియు సభ్యులు సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు,ఆశాకార్యకర్తలు,ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జీఎస్టీ తగ్గింపు ఫలాలు పేద ప్రజలకు అందాలి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 24 హైదరాబాద్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టి స్లాబ్ విధానం వల్ల పేద ప్రజలకు న్యాయం జరగటం లేదని తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ ముఖ్యంగా కిరాణం సామాన్లపై ఏమాత్రం రేటు తగ్గలేదని 22వ తేదీకి ముందు ఉన్న విధంగా ఉన్నాయి తప్ప ఏ ఒక్క కిరాణం వస్తువుపై ఒక్క రూపాయి కూడా ధర తగ్గలేదని ఇది ప్రభుత్వానికి చేరాలి గత ఎనిమిది సంవత్సరాలుగా పేద మధ్యతరగతి వర్గాల రక్తాన్ని పీల్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని జీఎస్టీ రేటు తగ్గిస్తే అది మధ్య దళారులకే లాభం చేకూరే విధంగా ఉంది తప్ప సామాన్యులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని ఆయన ఆరోపించారు.జీఎస్టీ వల్ల సామాన్యుడు తాగే టీ దగ్గర నుంచి ఉప్పు దగ్గర నుంచి అన్ని రెట్లు రెట్టింపు అయ్యాయని పది రూపాయలు ఉప్పుప్యాకెట్టు 20 రూపాయలు అయిందని 60 రూపాయలు కందిపప్పు 160 రూపాయలు అయిందనిజీఎస్టీ స్లాబు తగ్గినప్పటికీ ఆ రేట్లు అలాగే కొనసాగుతున్నాయని తక్షణమే కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని జీఎస్టీ ఫలాలు పేదవారికి అందే విధంగా జాగ్రత్త వహించాలని ముఖ్యంగా పెట్రోల్ డీజిల్ ని జీఎస్టి పరిధిలోకి తేవాలని తద్వారా డీజిల్ పెట్రోల్ కూడా లీటరు 50 రూపాయలకే ప్రజలకు అందుబాటులో ఉంటుందని పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తేవాలని అనేక రాష్ట్రాలు కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది శవపేటికలు కూడా జీఎస్టీ విధించిన నికృష్టపు ప్రభుత్వం ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నదని ఇది భారతీయుల దురదృష్టకరమని, భవిష్యత్తులో మంచి రోజులు కూడా వస్తాయని ఈ దౌర్భాగ్యపు ప్రభుత్వాన్ని సాగనంపేందుకు యావద్దేశం తహతహలాడుతుందని ఆయన అన్నారు.ఈ సమావేశం లో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ ఉన్నారు.



# బతుకమ్మ ఘాట్ కు 10 లక్షల సీసీ మంజూరు

సెప్టెంబర్24మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల పరిధిలోని తుక్కాపురం గ్రామంలో తెలంగాణ సంస్కృతి అయిన బతుకమ్మ ఆడుకోవడానికి ఆడపడుచులు ఇబ్బందులు గురవుతున్న తరుణంలో, మాజీ సర్పంచ్ రాజు స్థానిక ఆలేరు ఎమ్మెల్యేను కలిసి విషయం చెప్పడంతో,ఆయన సానుకూలంగా స్పందించి, వెంటనే 10 లక్షల సిసి రోడ్ మంజూరు చేయించి పని పూర్తి చేయించారు,బతుకమ్మ ఘాట్ కు సహకరించిన,ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు తుక్కాపురం ఆడపడుచుల అందరి తరపు నుంచి అలాగే గ్రామ ప్రజల నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజు,తాజా మాజీ ఉపసర్పంచ్ మారుపాక అంజయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు,

# శంకర్‌పల్లిలో మల్లికార్జున్ ముత్య అప్పాజీ స్వామీజీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి పట్టణానికి బుధవారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన మల్లికార్జున్ ముత్య అప్పాజీ స్వామీజీ ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేశారు. అప్పాజీ వస్తున్న సమాచారం తెలుసుకున్న పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో ఆయనను చూడడానికి వచ్చి, ఆయనతో ఫోటోలు దిగి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.





# వార్డ్ ఆఫీసర్లకు ఘనం గా వీడ్కోలు సన్మాన సమావేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం,హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో నేడు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్లుగా విధులు నిర్వహించిన తొమ్మిది మంది అధికారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల రెవెన్యూ శాఖలో జీపీఓలుగా బదిలీ అయ్యి, 06-09-2025 నాటికి తమ కొత్త విధుల కోసం రిలీవ్ అయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం నందు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ ఆఫీసర్లు తమ మున్సిపాలిటీలో సేవా కాలం గురించి అనుభవాలను పంచుకున్నారు.మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి ప్రసంగిస్తూ, వార్డ్ ఆఫీసర్లుగా హాలియా మున్సిపాలిటీలో చూపిన కృషి, నిబద్ధతను ప్రశంసించారు. అలాగే, రెవెన్యూ శాఖలో కొత్త పదవిలో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించి, మరింత ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చివరిగా రిలీవ్ అయిన వార్డ్ ఆఫీసర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.



# ఫతేపూర్ దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

## చేసిన శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు ఫతేపూర్ దుర్గమ్మ ఆలయంలో బుధవారం సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై శ్రీశైలం అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ జొన్నాడ రాములు సీఐ, ఎస్ఐలను అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు ఉన్నారు.

# కాళిఘాట్ దుర్గామాత అమ్మవారి సన్నిధిలో.. అన్న ప్రసాద్ కార్యక్రమం..



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. కాళీఘాట్ దుర్గామాత అమ్మవారి సన్నిధిలో.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు.. బూర్గుల నవీన్ కుమార్ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుండె మోని పార్వతాలు, యాదగిరి రాజు, పల్నాటి నరేష్, గణపురం రాజు, బూర్గుల నాగేష్, బూర్గుల పరమేష్, బూడిద నాగేష్, కుండే జంగిలి, కుండే వెంకటేష్, బూడిద సతీష్, మంచే మహేష్, మంచే వెంకటేష్, కోర్ర రాజు, జెల్లా మహేష్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది



# రక్తదానం చేసిన యువకుడు

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన యువకుడికి అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం కావడంతో మల్యాల రక్తదాతల గ్రూప్ ద్వారా సమాచారం అందుకున్న మల్యాల మండల కేంద్రానికి చెందిన ఎనుగందుల మహేష్ వెంటనే స్పందించి జగిత్యాల వెళ్లి రక్తం అందించారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన మహేష్ ను పలువురు అభినందించారు.



# భద్రత మనందరి బాధ్యత

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్న పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజల భద్రతనే పోలీస్ బాధ్యత అని బచ్చన్నపేట మండల ఇన్చార్జి ఎస్ఐ చెన్నకేశవులు అన్నారు. బుధవారం యువతకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాటు నేర్చుకోవద్దని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తులో అందరికీ ఆదర్శంగా ఉండే బాధ్యత నేటి యువతకే ఉన్నదని అన్నారు. ప్రజలు ప్రమాదకరమైన విషయాలలో జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన నేరుగా పోలీస్ స్టేషన్ కానీ 100 కానీ ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలు అందరూ సేవలు వినియోగించుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నర్సిరెడ్డి. నవీన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# కాంగ్రెస్ నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంధమల్ల కృష్ణయ్య సుజాత దంపతుల కుమార్తె వివాహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, అల్వాలరమేష్, గంధమల్లజంపయ్య,తమ్ముడి మహేందర్, విజయ భాస్కర్, భావనపల్లిఅంజయ్య, రాగిరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతిలో భారీ చేరికలు

## కప్పటి పాండురంగారెడ్డి తన అనుచరుల తో భారీ చేరికలు



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలనికి చెందిన కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...సామాజిక తెలంగాణే లక్ష్యం గా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు వీడి జాగృతిలో భారీగా చేరికలు ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో సామాజిక తెలంగాణతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్,బిఆర్ఎస్ కు చెందిన నాయకులు,కార్యకర్తలు బుధవారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి లో చేరారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ, ఆద్వర్యంలో కవిత సమక్షంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు వివిద పార్టీల నాయలులు కార్యకర్తలు బంజారా హిల్స్ లోని పార్టీ కార్యాలయం లో బుధవారం ,బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్రాం రెడ్డి, బిఆర్ఎస్ నాయకురాలు వేదభవాని, కందుకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సభావట్ గణేష్ నాయక్, మాజీ ఎంపిటిసి ఎచ్ ఉండెల బాబురావు,యూత్ వింగ్ మాజీ మీడియా కోఆర్డినేటర్ శివరామక్రిష్ణా రెడ్డి పాటు సుమారు 200 మందికి పైగా జాగృతి తీర్థం పుచ్చుకున్నారు. జాగృతి అధ్యక్షురాలు కవిత బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జాగృతి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని సూచించారు. కప్పాటి పాండురంగారెడ్డి, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డిలు తదితరులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం అలుపెరగని పోరాటం చేశామని గుర్తు చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఏ ఆదేశాలిచ్చిన సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో జాగృతి నాయకులు నవీన్ చారి అర్చన సేనాపతి,కోల శ్రీనివాస్,కంచర్ల శివారెడ్డి, సంపత్ కుమార్,రవీందర్ ముదిరాజ్,భూషణ్ గౌడ్ జంగయ్య గౌడ్ కిరణ్ కుమార్,యాదగిరి, శ్రీనివాస్, నవీన్ గౌడ్,అఫ్రీన్ సుల్తానియా,లావణ్య తదితరుల పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో బీజేపీకి షాక్..

## బీఆర్ఎస్‌లో చేరిన సీనియర్ నేత కొలను ప్రదీప్ రెడ్డి



మన సాక్షి గొంతుక. శంషాబాద్శంషాబాద్ మున్సిపాలిటీలో బీజేపీకి ఎదురులేని దెబ్బ తగిలింది. మున్సిపాలిటీలో సీనియర్ నేతగా ఉన్న కొలను ప్రదీప్ రెడ్డి, కొలను పూర్ణచందర్ రెడ్డి మంగళవారం బీజేపీ నుండి రాజీనామా చేసి బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి)లో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఈ చేరిక జరిగింది. బీఆర్ఎస్ నాయకుడు పట్లోల్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొలను ప్రదీప్ రెడ్డిని కొలను పూర్ణచందర్ రెడ్డి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేటీఆర్ మాట్లాడుతూ శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి ఉన్న మంచి పేరు, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుంది" అని పేర్కొన్నారు. కొలను ప్రదీప్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు, అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బూరకుంట సతీష్, బూరకుంట మహేష్, కొనమోళ్ల శ్రీనివాస్, సెలవేంద్రి వెంకట్ రెడ్డి, చిన్న గండు రాజేందర్, మాజీ కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, మంచర్ల శ్రీనివాస్, వీరమళ్ల హనుమంత్ ముదిరాజ్, మంచర్ల మోహన్ రావు మరియు శంషాబాద్ మండలం, మున్సిపల్ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన కరుణ రెడ్డి.



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేటఆడపిల్ల చదువుకోలేదు వంటింటికే పరిమితం అయితుంది అనే నానుడి మాటలను అబద్ధం చేస్తూ మహిళలు కూడా అన్ని రంగాలలో రాణిస్తారని నిరూపించి చదువులో డాక్టరేట్ పొందిన కరుణ రెడ్డి. వివరాల్లోకి వెళితే జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం, కట్కూర్ గ్రామ వాసి, కరుణ రెడ్డి కూకట్ పల్లి లోని జె ఎన్ టి యు హెచ్ హైదరాబాద్ కెమిస్ట్రీ లో ఫుల్ టైం పరిశోధన చేసి ఇంటర్నేషనల్ జర్నల్స్ పబ్లికేషన్స్ లో ప్రచురణ పొంది పి హెచ్ డి థీసెస్ సమర్పించగా , మూల్యాంకన అంతరం ఇంటర్వ్యూ నిర్వహించి డాక్టరేట్ పొందడానికి అర్హత సాధించింది. అనంతరం డిజైన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఇండోల్ థైజోలోపిరిడిన్ బెసుడ్ హెట్రోసైకిలిక్ కాంపౌండ్స్ అండ్ థైర్ బయోలాజికల్ సైన్స్" అనే అంశంపై ప్రో. చిట్టిరెడ్డి వెంకటరమణ రెడ్డి పర్యవేక్షణలో పి హెచ్ డి పూర్తి చేసి 14 వ స్నాతకోత్సవంలో పి హెచ్ డి పట్టా తీసుకుందికరుణ రెడ్డి జె ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ క్యాంపస్ లో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదివి యూనివర్సిటీ టాపర్ గా నిలిచి 7 వ స్నానకోత్సవంలో గోల్డ్ మెడల్ తీసుకుని యూనివర్సిటీ టాపర్ అయినందున డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైర్ ఫెలోషిప్ అవార్డ్ కోసం సెలెక్ట్ చేశారు. డి ఎస్ టి ఫెలోషిప్ తో 5 సం. రాల పాటు కెమిస్ట్రీ లో పరిశోధన చేశారు. జె ఎన్ టి యు హెచ్ రాష్ట్ర చైర్మన్ డా శాడగొండ కరుణాకర్ రెడ్డి గణిత శాస్త్రం లో పి హెచ్ డి ని 2014 సం.లోనే ఇదే జె ఎన్ టి యు హెచ్ నుండి పట్టా తీసుకున్నారు. అసలు విషయం ఏమిటి అంటే భార్య భర్తలు ఇద్దరు ఒకటే జె ఎన్ టి యు హెచ్ నుండి పట్టా తీసుకోవడం వారు కట్కూరు గ్రామానికి చెందిన వారు కావడం మండలానికి ఎంతో గర్వకారణం అని గ్రామ ప్రజలు అన్నారు. పై జె ఎన్ టి యు హెచ్ ఉన్నతాధికారులు, డిపార్ట్మెంట్ ఆచార్యులు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, వివిధ విద్యార్థి సంఘాలు,మిత్రబృందం, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేశారు



# గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలోభారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర బిజెపి పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు సేవపక్షం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. సేవాపక్షం లోని భాగంగా ఈరోజు బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో బిజెపి పార్టీ గ్రామా శాఖ తరుపున గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉచితంగా బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు మండల నాయకులు కొక్కల కొండ వేంకటేష్, సాంబయ్య, ఎలా రాజశేఖర్, గడోజు రవీంద్ర చారి, సిద్ధులు,బాను చందర్, బాలయ్య, బాలరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా భరత్ ప్రసాద్ పోతుగంటి నియమితుడు

మన సాక్షి గొంతుక. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు చేతులమీదుగా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారి సమక్షంలో భరత్ ప్రసాద్ పోతుగంటి బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నియామక పత్రాన్ని స్వీకరించారు.

## ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన బీజేపీ యువ నాయకుడు ప్రశాంత్



మన సాక్షి గొంతుక:న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోడీని బీజేపీ యువ నాయకుడు ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి పూల బొకేతో సత్కరించారు. ఈ సందర్భంలో ప్రధాని మాట్లాడుతూ యువతే భారతదేశానికి నిజమైన శక్తి అని, పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తే వారికి పదవులు స్వయంగా వెంబడిస్తాయని పేర్కొన్నారు. యువ నాయకుల కృషి, నిజాయితీతో దేశ అభివృద్ధికి దోహదపడాలని ప్రధాని నరేంద్ర మోడీ హితవు పలికారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్



రంగా రెడ్డి జిల్లా బ్యూరో. మన సాక్షి గొంతుకరావిచెడు గ్రామపంచాయతీ పరిధిలోని మద్దెలకుంట తండాలో జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ ఇరుముడి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సేవలాల్ వారసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. సేవలాల్ వారసత్వాన్ని కొనసాగించడం తమ బాధ్యతగా భావించి, రానున్న తరాలకు ఆయన గొప్పతనాన్ని చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం గిరిజనులపై జరుగుతున్న కుట్రలను ఎదుర్కొనేందుకు గిరిజనులు ఒక్కతాటిపైకి రావాలని, తమ జాతిపై జరుగుతున్న అన్యాయాలను ఖండించేందుకు ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ, కృష్ణ నాయక్, ధర్మ, హుణ్య, తిరుపతి, భీమ్లాల్, గాస్య భాస్కర్, సందీప్, వినోద్, శంకర్, స్వాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## 30వ తారీఖు లోపు డీలర్ల ఖాతాలలో కమీషన్ డబ్బులు వేస్తాం:


మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//డీలర్లకు సంబంధించిన రాష్ట్ర కమీషన్ డబ్బులను ఎటువంటి బకాయిలు లేకుండా ఆగస్ట్ నెల వరకు డీలర్ల ఖాతాలలో జమచేశామని ... కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రత్యేక సాఫ్ట్వేర్ యొక్క సాంకేతిక కారణాల వలన కేంద్ర కమీషన్ డబ్బులను డీలర్ల ఖాతాలలో వేయడం ఆలస్యమైందని, ఈనెల 30వ తారీఖు లోపు ఇట్టి కమీషన్ డబ్బులను డీలర్ల ఖాతాలలో వేయటం జరుగుతుందని తెలంగాణ సివిల్ సప్లయ్ కమీషనర్ డిఎస్.చౌహాన్ తెలిపారు. రానున్న ముఖ్య పండుగల నేపథ్యంలో డీలర్ల ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వెంటనే డీలర్లకు కమీషన్ డబ్బులను ఇప్పించాలని కోరుతూ కమీషనర్ ద్వారా తీసుకున్న అపాయింట్మెంట్ మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు మరియు కార్యవర్గం సివిల్ సప్లయ్ భవన్ కార్యాలయం నకు ఉదయం వెళ్లిన నేపథ్యంలో కమీషనర్ గారు సెక్రటేరియట్ లో గౌరవ స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ గారితో సివిల్ సప్లయ్ అధికారులతో ఉదయం 12 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఉదయం 12 గం. ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు కమీషనర్ కొరకు బత్తుల రమేష్ బాబు సివిల్ సప్లయ్ కార్యాలయం లో వెయిట్ చేసిన మేరకు మార్కెటింగ్ జిఎం రాజేందర్ సర్ కలువడం జరిగింది. అనంతరం జిఎం సూచన మేరకు డిప్యూటీ కమీషనర్(ఫైనాన్స్) శ్రీమతి లక్ష్మి భవాని మేడం కలువగా, మేడం ద్వారా కమీషనర్ సమాచారాన్ని రమేష్ బాబు కు అందిస్తూ... తప్పకుండా 30వ తేదీ లోపు కేంద్ర కమీషన్ డబ్బులను డీలర్ల ఖాతాలలో వేస్తామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మాండ్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ పులిమామిడి సువర్ణ-లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు పోతరాజు రమేష్, జాయింట్ సెక్రెటరీ తోట సమ్మయ్య, ఎలుగని భాను చందర్, కార్యవర్గ ప్రతినిధి వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

## సొంత ప్రయోజనాల కోసం పార్టీ మార్పు...

పాండురంగ రెడ్డి పార్టీ మార్పుపై మండిపడ్డ సమత ప్రకాష్



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో... కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు మాట్లాడుతూ... కప్పటి పాండురంగ రెడ్డికి పార్టీ ఎన్ని అవకాశాలు ఇచ్చిన అప్పటికి వాటిని సద్వినియోగం చేసుకోకుండా... సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారడం పాండురంగారెడ్డి కి కొత్త ఏం కాదు అంటూ సమత ప్రకాష్ ఘాటుగా విమర్శలు చేస్తూ పాండురంగ రెడ్డి పై మండిపడ్డారు.. అంతేకాకుండా.. పార్టీ కోసం పనిచేసే మంచి వాళ్లను సైతం తన సొంత ప్రయోజనాల కోసం పాండు రంగారెడ్డి వాడుకుంటున్నాడని సమత ప్రకాష్ మండిపడ్డారుకాంగ్రెస్ పార్టీలో.. ప్రజా పాలనలో పేదవారికి న్యాయం జరుగుతుందే తప్ప ఎక్కడ కూడా అన్యాయం జరగదని తెలియజేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇలా చెప్పుకుంటూ వెళ్తే పేద ప్రజలకు అండగా ఉంటున్న పార్టీ ఏదైనా ఉంది అంటే ఏకైక పార్టీ అది కాంగ్రెస్ పార్టీ అని సమత ప్రకాష్ తెలియజేశారు



## బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సినీ నటుడు పృథ్వీరాజ్ ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్‌గౌడ్‌గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం ఎస్విబిసి మాజీ చైర్మన్, సినీ నటుడు పృథ్వీరాజ్ దంపతులు అర్చకులు ప్రమోద్ ఆధ్వర్యంలో స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి పృథ్వీరాజ్ దంపతులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, హనుమంతు, గోపాల్ ఉన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న మనాలి ఠాకూర్



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గారు ఈ రోజు శ్రీ శ్రీ దుర్గా దేవి శరన్నావరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆర్ జి వన్ పరిధిలోని టు %ఒ% టూ ఏ మైన్ ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి సింగరేణి ఉద్యోగులు ప్రాంతం ప్రజలు క్షేమంగా ఉండాలని, ఈ ప్రాంతం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని, ప్రాంత ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తోడుగా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మనవి చేశారు. అనంతరం సింగరేణి మహిళా ఉద్యోగులు, స్థానిక మహిళలతో కలిసి తెలంగాణ ఆత్మీయతకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగలో భాగంగా బతుకమ్మ ఆడరు మహిళలతో మాట్లాడుతూ వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.



## బిజెపి బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా గ్రామంలో... బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి గ్రామ శాఖ అధ్యక్షులు బండ వేణుగోపాలకృష్ణ మరియు ఉపాధ్యక్షులు వేల్పూరి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో.. వేల్పురి రాజు యాదవ్, ఆదరణ జంగయ్య బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కోడూరి జంగయ్య వేల్పురి రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంచాలి...



మన సాక్షి గొంతుక /తొర్రూరు సెప్టెంబర్ 24. ఇల్లు లేని నిరుపేదలు 6 రోజులుగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోపాల గిరి రోడ్డులో బతుకమ్మలతో నిరసన తెలుపుతున్న మహిళల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బొల్లం మమత మాట్లాడుతూ వంద రోజులుగా రెండు పడక గదుల ఇండ్లను కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు పూర్తి చేసిన ఇండ్లను పంచకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. ఆరు రోజులుగా బతుకమ్మ పండుగను మహిళలు ఇంటి దగ్గర జరుపుకోకుండా డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నిరసన తెలుపుతుంటే దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు వెంటనే ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. దేశంతో పాటు రాష్ట్రంలో కూడా మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాలు నిలుపుదల చేసేలా ప్రత్యేక చట్టాలు తీసుకురావడమే కాకుండా పకడ్బందీగా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం చదువుకోనిద్దాం పురుషులతో సమానంగా ఆడపిల్లలను పెంచే విధంగా ప్రభుత్వాలు సహకరించాలని అన్నారు. ఇండ్లు లేని నిరుపేద మహిళలందరూ సంఘటితంగా ఉంటూ ఇండ్లను సాధించుకునే వరకు పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, జిల్లా కమిటీ సభ్యులు తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మర్క సాంబయ్య, జమ్మల శ్రీనివాస్, కొమ్మనబోయిన యాకయ్య, గడ్డల మల్లయ్య, సాయిలు, మంగళపల్లి కృష్ణ, శోభ, వరలక్ష్మి, షమీనా, పుష్ప, భవాని, రాజేశ్వరి, రాధ, అరుణ, శ్రీలత 300 మంది నిరుపేద ఇల్లు లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గ్గామాత వద్ద మహా అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడుగుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా మూడవరోజు(బుధవారం) దుర్గామాత అన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో ప్రత్యేక మండపాలు నిర్మించి నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ ప్రజలు తమ భక్తిని చాటుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మరియు యువత పాల్గొన్నారు.



# గ్రామ ప్రజలను సల్లంగా చూడు తల్లి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కర్ణ గూడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం,రాత్రి కర్ణంగూడ గ్రామంలో శ్రీ ఆంజనేయ భజన మండలి వద్ద నెలకొల్పిన శ్రీ దుర్గామాత( గాయత్రీ దేవి )రెండవ రోజు పూజ పాల్గొన్న ఇబ్రహీంపట్నం మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కర్ణంగూడ మాజీ ఉపసర్పంచ్ పండల దేవేందర్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృప, దీవెనలతో గ్రామ ప్రజలందరిని, సల్లంగా చూడు తల్లి అని వేడుకుంటూ, రైతులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పండల లక్ష్మయ్య గౌడ్ ,నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి, నల్లబోలు ఆల్వాల్ రెడ్డి,ఎంపాలా మహిపాల్ రెడ్డి ,ఏంపాల రవీందర్ రెడ్డి ,పండల రమేష్ గౌడ్ ,పండల రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### ఎస్.బి.ఐ బస్టాండ్ రోడ్ జనగామ బ్రాంచ్ ఆధ్వర్యంలో

# శ్రమదానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:డిపార్ట్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారం స్వచ్ఛత ఈ సేవ 2025 పక్షోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బస్టాండ్ రోడ్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో స్థానిక గీత ఆశ్రమం గాయత్రి మాత టెంపుల్ వద్ద శ్రమదానం ద్వారా పరిసరాలను శుభ్రం చేసి డోజర్ ద్వారా పిచ్చి చెట్లను తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మేనేజర్ మూర్తి,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ రాజేష్ చంద్ర,సిబ్బంది సిఎఫ్ఎల్ స్టాఫ్ బొమ్మకంటి అనిల్ గౌడ్,టెంపుల్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు బచ్చు బాలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాష



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:నరేంద్ర మోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని,దసరా సందర్భంగా గ్రామ పంచాయతి సిబ్బందికి దుస్తులు పంపిణి. కొన్ని సంవత్సరాలనుండి గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా సందర్భంగా కొత్త బట్టలు ఇస్తున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య బాష దంపతులు. నరేంద్ర మోడీ పుట్టినరోజు నుండి చేస్తున్న వివిధ కార్యక్రమల ఇది ఒకటి, దసరా సందర్భంగా యాచారం గ్రామ పంచాయతీ సిబ్బందికి కొత్త బట్టలు ఇచ్చి ముందుస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ వల్లనే గ్రామ పరిసరాల శు భ్రంగా ఉన్నాయని మీకు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటానని అన్నారు,ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గొల్లపల్లి లలితా జంగయ్య గౌడ్, మాజి వార్డ్ సభ్యులు బూతరాజు నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు నారిమల్ల రమేష్, పాండు చారీ తదితరులు పాల్గొన్నారు.




### నూతన ఎస్.హెచ్.ఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన

# కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ అర్బన్ నూతన ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ రెడ్డి ని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు గౌడ్,సిద్దెంకి మాజీ సర్పంచ్ సుంకర శ్రీనివాస్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,గోపరాజుపల్లి శేఖర్,కాముని మహేష్,గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.




# పించన్ ను పెంచాలని గ్రామ సెక్రటరికి వినతి

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:తెలంగాణ లోని సంక్షేమ పథకాల్లో అతి ముఖ్యమైంది పింఛన్లు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ వికలాంగులకు 6 వేలు,వృద్ధులకు,వితంతువులు,ఒంటరి మహిళ,చేనేత,గీతా బీడీ కార్మికులకు 4 వేలు పింఛను ఇవ్వాలని గ్రామ పెన్షన్ దారులు పెంబర్తి గ్రామ సెక్రెటరీ ప్రఫుల్ రెడ్డి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన మాదిరిగా పెంచిన ఫించన్ ను వెంటనే అమలు చేసి,స్థానిక ఎన్నికలకు ముందే ఫించన్ పెంపుపై అధికారిక ప్రకటన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజ్,ఎంఎస్పి జనగామ జిల్లా సీనియర్ నాయకులు నిర్మల భాస్కర్ మాదిగ,విహెచ్పిఎస్ గ్రామ శాఖ నాయకులు దేవసాని స్వాతి,జూకంటి రేణుక, కమలేకర్ రాజశేఖర్,కేశవపట్నం శ్రీమన్నారాయణ,ఇట్టబోయిన మల్లయ్య,పాశం లక్ష్మి,ఆవుల లక్ష్మి,దొమ్మాట నరసింహ,నిర్మల బుచ్చమ్మ,కంతిరి బాలమ్మ,మేకల ఐలమ్మ, బండ పద్మ తదితరులు పాల్గొన్నారు.




### రావిరాల శ్రీనివాసరావు(వీఆర్వో)కు ఘన నివాళులర్పించిన సూరంశెట్టి కిషోర్

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్అనారోగ్య కారణంతో ఇటీవల కాలంలో మరణించిన రావిరాల శ్రీనివాసరావు ( వీఆర్వో) దశదిన కార్యక్రమం మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో నిర్వహించగా హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు,బిసి సెల్ మండల అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, సీనియర్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ,చెరుకు నాగ మురళి కృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ,బిసి సెల్ మండల ఉపాధ్యక్షులు బండారు ఏడుకొండలు,బండారు మల్లికార్జునరావు,రావిరాల వీరాంజనేయులు,చాపలమడుగు రాములు,కుక్కమల్ల సునీల్ కుమార్,చెరుకు సాంబశివరావు, సంగిశెట్టి గోపాలరావు,ఆవుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### చంద్రకంట,అన్నపూర్ణాదేవి మాతా అలంకరణలో

# అమ్మవారి దర్శనం





గొల్లపెల్లి మండలకేంద్రం లోని భక్తాంజనేయ ఆలయం లో విజయదుర్గా సేవాసమితి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా అమ్మవారు భక్తులకు మూడవ రోజు చంద్రఘంట( శ్రీ గాయత్రీ) అవతారము లో దర్శనం ఇచ్చారు. భీమ్రాజు పల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో మూడవరోజు అన్నపూర్ణాదేవి మాత అలంకలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. గంధం రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన దద్దోజనం,పులిహోర, సాయంత్రం శనగలు బబ్బర్లు నైవేద్యం సమర్పించారు. బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు కరకముల చేతుల మీదుగా భవాని దీక్ష స్వాములతో అన్నపూర్ణాష్టక పారాయణం, అష్టాక్షరి మంత్ర హవనం సాయంత్రం కుంకుమార్చన పూజలు, అనంతరం అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ సందర్భంగా కళ్లెం రజిత మల్లారెడ్డి దంపతులు, సందీప్, సంధ్య అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని,సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, దీక్ష స్వాములు, నిర్వాహకులు చెన్నాడి రాజబాబు,ఎనగందుల సాయి,అంకం గణేష్ సాయి, అంకం రవి, రవితేజ,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కాలే పెంటయ్యను పరామర్శించిన బిలకంటి శేఖర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల సీనియర్, ఆంధ్రజ్యోతి దినపత్రిక జర్నలిస్టు కాలే పెంటయ్య గత మూడు రోజుల క్రితం ఆఫీస్ కి వెళ్ళి పనులు పూర్తి చేసి తిరిగి వస్తున్న సమయంలో బొంగ్లుర్ రింగ్ రోడ్డు దగ్గర ద్విచక్ర వాహనం పై ముగ్గురు యువకులు అతివేగంగా వచ్చి వెనుకల నుండి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో గాయపడిన పెంటయ్యను ఇబ్రహీంపట్నం లిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని బుధవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెంటయ్య ను పరామర్శించి 10వేవ రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి.



### కామ విజయ్ తండ్రి రాజలింగు అంత్యక్రియల్లో

# పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కాంగ్రెస్ సీనియర్ లీడర్ కామ విజయ్ తండ్రి రాజలింగు అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం గోదావరి నది ఒడ్డున జరిగిన అంత్యక్రియల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు.గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.ఎంపీ రాజలింగు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ లీడర్ కామ విజయ్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎంపీ వెంట పిసిసి సభ్యులు రఘునాథ్ రెడ్డి, స్థానిక నాయకులు పి. మల్లికార్జున్, కల్వల సంజీవ్, నరేందర్ రెడ్డి, జావెద్ తదితరులు ఉన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య రక్త పరీక్షలు




తిరుమలాయపాలెం సెప్టెంబర్ 24 //మన సాక్షి గొంతుక// పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేక శిబిరం 5వ రోజున వెదుళ్ళచెరువు గ్రామంలో కొనసాగింపబడుతున్నది. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ వారి సహకారంతో డాక్టర్ రాంబాబు, డాక్టర్ పాల్వాయి నిరీష, ఆధ్వర్యంలో వాలంటీర్లతో గ్రామస్థులకు కంటి పరీక్ష రక్త పరీక్షలు నిర్వహించబడినవి. అనంతరం సమావేశంలో సామాజిక స్పృహ గురించి కార్తికేయ వివరించారు సాయంత్రం నిర్వహించిన సామాజిక సర్వేలో వాలంటీర్లు ప్రతి ఇంటికి తిరిగి వివరాలు సేకరించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ, నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కా%ఎ%ర్యక్రమంలో విశ్వేశ్వరరావు, చంద్రమౌళి, పరుశురాం, చామకూర ఉపేందర్ , చిలకమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు

## ప్రతి గీత కార్మికుడికి 2 లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలి

# గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలి




సెప్టెంబర్24మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)పట్టణంలోని పీఎస్ గార్డెన్ లో కల్లుగీత కార్మిక సంఘం మండల ఆరో మహాసభ స్థానిక సొసైటీ అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది, ఈ మహా సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జయరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం 5000 కోట్లు రూపాయలు కేటాయించి ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించడం వల్ల వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు, అదేవిధంగా కల్లుగీత వృత్తి ప్రమాదకరమైన వృత్తి అని తెలిసినా కల్లుగీత వృత్తిని గీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితుల్లో కొనసాగిస్తున్నారని,అట్టి వృత్తికి ప్రభుత్వం రక్షణ కల్పించి ఆధునీకరించి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని కోరారు,ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి పనిచేస్తలేవని గీత కార్మికులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని తమ ఎన్నికలలో ఉపయోగించుకొని ప్రభుత్వాలుగా మారిన తర్వాత మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ఇట్టి విషయాన్ని గీత కార్మికులు గుర్తించి వారి సమస్యల పరిష్కారం కోసం చైతన్యవంతమై అమర వీరులు ఇచ్చిన స్ఫూర్తితో ఉద్యమాల ద్వారానే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి ఉద్యమాలలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని ఉద్యమాలను చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు, ఈ మహాసభకు హాజరైన జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలో వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచలు అందించాలని,జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా లకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని,నందనంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని,గీత కార్మికులకు ఇస్తామన్న పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని,ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని,ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించి నీటి వసతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు,వైన్ షాపులలో 15% నుండి 25 శాతానికి కేటాయించి అట్టి షాపులను గీత సొసైటీలకు అందించాలని కోరారు,ఈ మహాసభలో స్థానిక ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,సంఘం రాష్ట్ర నాయకులు బీస్ చందర్ గౌడ్. సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్. జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం,మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ మండల అధ్యక్షుడు రంగ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,



## మూడవరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో

# అమ్మవారి దివ్య దర్శనం

మన సాక్షి గొంతుక న్యూస్ / గండీడ్, సెప్టెంబర్ 24మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికంగా, వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద దుర్గామాత కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.బుధవారం నాడు ఉత్సవాల మూడవ రోజు సందర్భంగా అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. పురోహితుల పర్యవేక్షణలో వేద మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా జోగు శ్రీనివాస్, బుర్రి రాములు, కురువ బాలయ్య, తోకలి కృష్ణయ్య, సన్ డ్రెస్ వెంకట్ రాములు, చాపలి వెంకటయ్య, చాపలి గోపాల్, బోయిని కృష్ణయ్య, సెల్ఫోన్ సాయిలు తదితరులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భజన మండలి గానసేవలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంగా మారాయి. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అర్చనలు సమర్పించారు.దేవీ నవరాత్రి ఉత్సవాలు మరిన్ని రోజులు జరగనున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు.

# చేగుంటలో కార్డెన్ సెర్చ్




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 24ప్రజల్లో అభద్రతాభావం పోగొట్టి, భరోసా కల్పించడం కోసమే కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో బుధవారం కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డి.ఎస్.పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో 110 మంది పోలీస్ బృందం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఉదయం 6 గంటల నుండి ప్రారంభమైన తనిఖీలు ఎనిమిది గంటల వరకు కొనసాగాయి. మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది ప్రత్యేకత తనిఖీలు చేపట్టి సరైన ధ్రువపత్రాలు లేని 79 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నేర రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు కొనుగోలు చేయవద్దని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డి.ఎస్.పి నరేందర్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్,తూప్రాన్ డిఎస్పి, రామాయంపేట సిఐ వెంకట రాజ గౌడ్, తూప్రాన్ సిఐ రంగయ్యకృష్ణ,చేగుంట ఎస్సై చైతన్యకుమార్



# ఎన్ఎస్ఎస్ ఉద్దేశం పక్షపాతం లేని సమాజాసేవ అందించడం




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం మహాత్మా గాంధీ జన్మదినం (1869) 100 సంవత్సరాల తర్వాత అనగా 1969 సెప్టెంబర్ 24వ తేదీన అప్పటి కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ వి కే ఆర్ వి రావు,37 విశ్వవిద్యాలయాల్లో 40000 వేల విద్యార్థులతో ప్రారంభించడం జరిగింది.ఎన్ఎస్ఎస్ యొక్క సైద్ధాంతిక ధోరణి గాంధీ ఆదర్శాల నుండి ప్రేరణ పొందింది.జాతీయ సమైక్యతను మరియు సామాజిక సామరస్యాన్ని అభ్యసించడం.శ్రమ విలువ తెలుస్తుంది. నాయకత్వ లక్షణాలను మరియు ప్రజాస్వామ్య వైఖరిని పొందడానికి ఎన్ఎస్ఎస్ దోహదపడుతుంది అని వివరించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసంలో ఎన్ఎస్ఎస్ పాత్ర జాతీయ సేవా పథకం యొక్క ప్రధాన లక్ష్యం సామాజిక సేవ ద్వారా వ్యక్తిగత వికాసం విద్యార్థులలో సామాజిక,సంక్షేమ ఆలోచనలను పెంపొందించడం మరియు ఎటువంటి పక్షపాతం లేకుండా సమాజాన సేవ అందించడం ఈ కార్యక్రమం ఉద్దేశం.ఎన్ఎస్ఎస్ యొక్క నినాదం నాకోసం కాదు నీకోసం . సామాజిక జీవనం మరియు బాధ్యతలను పంచుకోవడానికి అవసరమైన సామర్థ్యాన్ని పెంపొందించడానికి అత్యవసర పరిస్థితులు మరియు పకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ఉపయోగపడుతుంది.తమ జీవితంలో వచ్చే సమస్యలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారు.గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత,మూఢనమ్మకాల పైన అవగాహన సదస్సులలో పాల్గొనడం ద్వారా సమాజ అభివృద్ధికి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దోదపడతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జోనాతాన్ బాబు,రాజేంద్ర కుమార్,లక్ష్మీకాంతం, పద్మావతి,రామకృష్ణ,రమేష్, రాజేందర్,ప్రియ కుమార్ రెడ్డి,ఏ యు యం కృష్ణ,శాంతి ప్రియ,యు డి సీ మదర్,జస్వంత్,అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్రం నరసింహులు కు ఘన నివాళులు

సెప్టెంబర్24మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల పరిధిలో పల్లెర్ల గ్రామ నివాసి,ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన,మండలంలో చాలాకాలంగా పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన సీనియర్ పంచాయతీ కార్యదర్శి గుర్రం నరసింహులు మృతి చెందారు,పంచాయతీ కార్యదర్శులు వారి మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,తాజా మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా,చేనేత అధ్యక్షులు సుదర్శన,నారాయన, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు






## 4 తులాల బంగారు గొలుసులు లాక్కొని పారిపోయిన

# ఇద్దరు గుర్తుతెలియని దొంగలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):బంగారు గొలుసును ఇద్దరు గుర్తుతెలియని దొంగలు లాక్కొని పారిపోయిన ఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామానికి చెందిన నారాయణరెడ్డి భార్య పద్మ (70) ఇంట్లో ఒంటరిగా వంట చేస్తుండగా బుధవారం మధ్యాహ్నం గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి వచ్చి, త్రాగడానికి నీళ్లు అడిగి, అనంతరం వృద్ధురాలి మెడలో ఉన్న 4 తులాల బంగారు గొలుసును లాక్కొని బైక్ పై పారిపోయారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై కోటేశ్వరరావు వృద్ధురాలి ఇంటికి వచ్చి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# కందుకూరులో ఈనెల 26న టిడబ్ల్యూజేఎఫ్
# రంగారెడ్డి జిల్లా మహాసభ
## జర్నలిస్టుల సమస్యలపై చర్చ, నూతన కార్యవర్గం ఎన్నికలు



మన సాక్షి గొంతుక :శంషాబాద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన) రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభ ఈనెల 26వ తేదీన కందుకూరులోని శుభం గార్డెన్‌లో నిర్వహించబోతున్నట్లు రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అలమనేటి గోపాల్, ఇలిటం బుచ్చన్న వెల్లడించారు.మహాసభలో జర్నలిస్టుల సమస్యలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, అక్రిడిటేషన్ కార్డులు, ప్రభుత్వం కల్పించాల్సిన సౌకర్యాలు తదితర అంశాలపై చర్చ జరుగుతుంది. అలాగే, రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నికలు కూడా నిర్వహించనున్నారు. ఫెడరేషన్ విజయవంతం కావడానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు పలికారు.ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ మాజీ అధ్యక్షులు కలాల్ సుదర్శన్ గౌడ్, మంచర్ల రవీందర్, ఏం. శ్రీనివాస్, సలహాదారు కోళ్ల యాదయ్య, పి. మాధవ చారి, పి. విక్రమ్ కుమార్, పి. యాదగిరి, శ్రీనివాస్, ప్రవీణ్, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బైక్ క్రేన్ ఢీ:
## 38 ఏళ్ల వ్యక్తి మృతి

మన సాక్షి గొంతుక :శంషాబాద్, పాలమాకుల గ్రామ పరిధిలో శంషాబాద్ వైపు నుండి వస్తున్న క్రేన్ (%ఝా08జీఎ%6853) వెనక నుండి హెూండా షైన్ బైక్ (%ఝా07+దీ%4414) ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో 38 ఏళ్ల చిట్టి బాబు (%ూ/శీ% వెంకటయ్య, వృత్తి: కూలి) అక్కడికక్కడే మృతి చెందాడు.బైక్‌లో మధ్యలో కూర్చున్న పొత్లవత్ రాజుకు తల, ఎడమ చేయి, కుడి కాలు, ముఖంలో గాయాలు అయ్యాయి. ఆయనను చికిత్స కోసం అరకన్ హాస్పిటల్, శంషాబాద్ కి తరలించారు. క్రేన్ డ్రైవర్ %ఎఱఅశీస ఖ.=.్ఖుఝజ% అని గుర్తించబడిన ఈ ఘటనపై ఫిర్యాదురాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి చట్టపరమైన చర్యలు కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది.



# రోడ్డును కప్పేస్తున్న పిచ్చిమొక్కలు
## స్థానిక నాయకుల సహకారంతో తొలగింపు

గంగారం సెప్టెంబర్ 24 ( మన సాక్షి గొంతుక )రహదారికి ఇరువైపులా మొలిచిన పిచ్చిమొక్కలు పెరుగుతూ రోజురోజుకూ రోడ్డుపైకి వ్యాపిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఎదురుగా వాహనం కనబడక యాక్సిడెంట్ కావడంతో వ్యక్తి మరణించడం జరిగింది అంతేకాకుండా ఒకవేళ అత్యవసర పరిస్థితిలో ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయాలంటే వారికి గగనమే అవుతోందని సమాచారాన్ని తెలుసుకున్న మంత్రి సీతక్క గారు వెంటనే స్థానికంగా ఉన్న నాయకులకు సమాచారం అందించగా గంగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, శ్రీ కోదండ రామాలయ చైర్మన్ సైప సురేష్ మరియు స్థానిక ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించార్ దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఈన్ని రోజులు ఈ రోడ్లపై వెళ్లాలంటే ప్రాణాలని అరిచేతిలో పెట్టుకొని వెళ్లేవారమని రోడ్డుకు ఇరువైపు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం చాలా సంతోషంకరమని మంత్రి సీతక్కగారికి రుణపడి ఉంటామని వారి యొక్క ఆనందాన్ని వ్యక్తపరిచారు



# ఎస్సీ ఇళ్లల్లోకి వర్షపు నీరు..

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 24// మన సాక్షి గొంతుక//తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో గోపాలపురం లో ఇటీవల భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు చేరాయి. వర్షపు నీరు ఇంట్లోకి రావడంతో పిల్లలతో ఆరుబయటకు వచ్చారు.వర్షపు నీరు తో గత కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్నా పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు ఇళ్లలోకి రావడంతో పిల్లలు, తాము జ్వరాల బారిన పడుతున్నామని, ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇళ్లలోకి పాములు, తెల్లు, విష పురుగులు ఇల్లోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గోపాలపురం ఎస్సీ కాలనీవాసులు డిమాండ్ చేశారు.



# శ్రావ్స్ డ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవం

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని //పెద్దపెల్లి జిల్లా. పాలకుర్తి.నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ పాలకుర్తి మండలంలోని కుక్కలగుడూర్ గ్రామంలో శ్రావ్యున్నతనంగా ఏర్పాటు చేసిన శ్రావ్స్ బ్యూటీ పార్లర్ మరియు కంగన్ హాల్ ను ఈ రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి పార్లర్ మరియు కంగన్ హాల్ లోని సదుపాయాలను పరిశీలించిన మనాలి ఠాకూర్ , ఆధునిక సౌకర్యాలతో మహిళలకు అందుబాటులో ఉండే ఈ సెంటర్ స్థానిక యువతికి ఉపాధి అవకాశాలను అందించడమే కాక, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ముందుకు సాగేందుకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు.ప్రారంభోత్సవం అనంతరం మనాలి ఠాకూర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలను పెంచే విధంగా యువత ముందడుగు వేయడం శ్లాఘనీయమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో స్వయం ఉపాధి రంగంలో ఎదగాలని, ఈ ప్రయత్నం మరిన్ని యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే స్థానిక మహిళలు మరియు యువతితో మాట్లాడి వారి అవసరాలు, అభిప్రాయాలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ద్వారా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.




# అన్నదాన కార్యక్రమం

తిరుమలాయపాలెంసెప్టెంబర్ 24 //మన సాక్షి గొంతుక//మండల పరిధిలోని కాకరవాయి లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం లో దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవముల భాగంగా శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అమ్మవారికి ప్రతేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నమ్మన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత నల్లగట్టు శ్రీనివాస్ స్వప్న దంపతులు అన్నదాన ధాత గా భాష పొంగు రవి లక్ష్మీ దంపతులు కమిటీ సభ్యులు నల్ల గట్టు నవీన్ నల్లగట్టు వేణు నల్లగట్టు రాజు నల్లగట్టు మధు నల్ల గట్టు నిఖిల్ నల్లగట్టు నగేష్ నల్లగట్టు శ్రీను నల్లగట్టు నాగయ్య నల్లగట్టు జనార్ధన్ నల్లగట్టు దయాకర్ నల్లగట్టు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:పేదల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు.మండలంలో పెంబర్తి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి 2 లక్షల యాభై వేల ఎల్వోసి ని అందజేశారు.స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్వోసీ మంజూరు చేయించారు.పెంబర్తి గ్రామ యాదవ సామాజిక వర్గ గోదల స్వాతికి భర్త గోదల నరేష్ కు అట్టి ఎల్వోసి మంజూరు చేయించారు.అట్టి పత్రాలను వారి కుటుంబ సభ్యులకు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ ని మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నాగపురి కిరణ్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు సిద్దులు,మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్,గోదల వంశిధర్ రెడ్డి,అంబాల సంపత్,కొండర్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరి గద్దె ముత్తయ్య.... రాజమ్మ చిత్రపటాలకు
# నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 24 //మన సాక్షి గొంతుక//తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన బీసీ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ సిరి గద్దె ఉపేందర్ తల్లిదండ్రులు సిరిగద్దె ముత్తయ్య రాజమ్మ దంపతులు ఇటీవల అనారోగ్య కారణాలతో చనిపోయారు




బుధవారం వారి దశదినకర్మకు హాజరైన మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ గారు కొక్కిరేణి మాజీ ఎంపీటీసీ గుగ్గిల అంబేద్కర్ మండల కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ తాటికొండ కిరణ్ రఫీ కో ఆప్షన్ షేక్ సైపుద్దీన్ తిరుమలాయపాలెం మాజీ ఎంపిటిసి గోళ లింగయ్య . ప్రజా ప్రతినిధులు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.